AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@ssssoindia.org

**Cir.No.11/2024/SP/TS** **Date: 25-07-2024**

# గ్రామసేవా గ్రామాలలో 99 రోజుల నిత్య ఆధ్యాత్మిక కుటుంబ సాధన

**(తేదీ 8 ఆగస్టు 2024 గురువారం నుండి 14 నవంబర్ 2024 గురువారం వరకు)**

ఆత్మీయ జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ప్రేమపూర్వక సాయిరాం!

శ్రీవారి 99 వ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా 99 రోజుల నిత్య దీక్షలు అన్ని సమితి, భజన మండళ్ళలో తేదీ 1 ఆగస్టు 2024 గురువారం నుండి నిర్వహించుకొనుటకు నిర్ణయించిన విషయము తెలిసినదే.

ఈ శుభ సందర్భంలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ సత్యసాయి గ్రామసేవా కార్యక్రమాలు నిర్వహించుటకు ఎంపిక చేసిన 293 గ్రామాలలో, ఒక్కొక్క గ్రామం నుండి కనీసం 6 కుటుంబాలు ప్రతి రోజూ (8 ఆగస్టు 2024 గురువారం నుండి 14 నవంబర్ 2024 గురువారం వరకు 99 రోజులు) ఉదయం 7 గంటల నుండి 8 గంటల మధ్య సమయములో ఒక అరగంట మరియు సాయంకాలము 6 గంటల నుండి 8 గంటల మధ్య సమయములో మరొక 20 నిమిషాలు కుటుంబపరంగా ఆధ్యాత్మిక నిత్యసాధనను భక్తిశ్రద్ధలతో నిర్వహించునట్లు సంబంధిత సమితి వారు ప్రోత్సహించవలెను.

**ఉదయం నిత్యసాధన :**

1. దీపారాధన
2. మూడు సార్లు ఓంకారము
3. గణపతి ప్రార్థన
4. శ్రీ సత్యసాయి అష్టోత్తర పూజ
5. మంగళ హారతి
6. విభూతి ప్రసాద స్వీకరణ.

   (మొత్తం సమయము – అర గంట)

## సాయంత్రము నిత్యసాధన :

1. దీపారాధన
2. మూడు సార్లు ఓంకారము
3. కనీసం మూడు భజనలు
4. శ్రీ సత్యసాయి గాయత్రీ మంత్ర పఠనం కనీసం 27 సార్లు
5. మంగళ హారతి
6. విభూతి ప్రసాద స్వీకరణ.

(మొత్తం సమయము – 20 నిమిషాలు)

ఆగస్టు 8, 2024 గురువారం నాడు ప్రతి సమితి పరిధిలో గల గ్రామసేవ నిర్వహించు గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ప్రారంభించవలెను. కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి, ఒకే సమయానికి ఇట్టి మహత్తర కుటుంబ ఆధ్యాత్మిక సాధన చేయుట వలన కలుగు సత్ఫలితాలను సమితి వారు గ్రామ సభ్యులకు వివరించవలెను.

## ముందస్తు సన్నద్ధత :

1. ఆగస్టు 8 లోపు రెండు, మూడు పర్యాయములు గ్రామాన్ని సందర్శించి ఈ సాధన వివరాలు, సత్ఫలితాలు గ్రామస్థులకు వివరించి వారిని సన్నద్ధం చేయవలెను.
2. సమితి కన్వీనర్ (జిల్లా అధ్యక్షుల వారి అనుమతితో) ఒక్కొక్క గ్రామానికి ఈ ఆధ్యాత్మిక సాధన సజావుగా సాగుటకు ఒక ఇంచార్జీని నియమించవలెను అనగా సమితిలో ఏదేని సమన్వయకర్తకు గాని లేదా ఆక్టివ్ సభ్యునికి గాని ఈ బాధ్యత అదనంగా అప్పగించవలెను.
3. రెండు వారాలకు ఒకసారి చక్కటి వక్తతో గ్రామములో సత్సంగం నిర్వహించవలెను.
4. ప్రతి గ్రామములోని కనీసం 6 గృహముల వివరములు ఆగస్టు 1 వ తేదీ లోపు రాష్ట్ర అధ్యక్షులకు పంపించవలెను.
5. ఆగస్టు 8, గురువారం ప్రారంభం నాటికి ఇంటింటికీ అష్టోత్తర శతనామావళి పుస్తకం (లేదా జీరాక్స్), చిన్న భజనావళి పుస్తకం (లేదా జీరాక్స్), స్వామివారి ఫోటో, విభూతి ప్రసాదం అందించవలెను.

రాష్ట్ర ఆధ్యాత్మిక విభాగ సమన్వయకర్తలు, రాష్ట్ర గ్రామసేవ ఇంచార్జీలు ఈ కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా అధ్యక్షులతో, సమితి కన్వీనర్ లతో గ్రామాలలో చక్కగా నిర్వహించునట్లు సమన్వయం చేయవలెను.

శ్రీవారి శతజయంతి వేడుకలలో ఈ గ్రామాలన్నిటినీ భజన మండళ్ళుగా ఏర్పాటు చేయు లక్ష్యమును మదిలో ఉంచుకొనవలెను.

గమనిక: భజనలు పాడలేని వారు, అష్టోత్తరం చదవలేని వారు ఆడియో రికార్డింగ్ సహాయం తీసుకోవచ్చు.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు